# 2023-2024 కొత్త లేదా అప్‌డేట్ చేయబడిన COVID-19 వ్యాక్సిన్: దీర్ఘ-కాలిక సంరక్షణా ఏర్పాట్లు

Vaccinate WA
CovidVaccineWA.org

## అప్‌డేట్ చేసిన లేదా కొత్త 2023-2024 COVID-19 వ్యాక్సిన్ అంటే ఏమిటి? ఇది సరికొత్త వేరియంట్ల మీద పని చేస్తుందా?

అప్‌డేట్ చేయబడిన 2023-2024 COVID-19 వ్యాక్సిన్ అనేది సరికొత్త వ్యాక్సిన్. ఇది Food and Drug Administration (FDA, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) ద్వారా అనుమతి పొందడంతో పాటు Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) ద్వారా సిఫార్సు చేయబడింది. COVID-19కి కారణమయ్యే వైరస్ కాలం గడిచే కొద్దీ,విభిన్న వేరియంట్లుగా మార్పు చెందుతూ వచ్చింది. ఈ వ్యాక్సిన్ ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్‌లో చాలా వరకు ఇన్ఫెక్షన్లకు మరియు హాస్పిటల్‌లో చేరాల్సిన పరిస్థితికి దారితీస్తున్న సరికొత్త వేరియంట్ల మీద పనిచేస్తుంది. ఈ వ్యాక్సిన్ ప్రస్తుత వేరియంట్లకు వ్యతిరేకంగా రక్షణను తిరిగి కల్పించి దానిని పెంపొందిస్తుంది.

## అప్‌డేట్ చేసిన 2023-24 COVID-19 వ్యాక్సిన్‌ని ఎవరుతప్పక తీసుకోవాలి?

అప్‌డేట్ చేసిన 2023- 2024 COVID-19 వ్యాక్సిన్ ఒక మోతాదుని వయోజనులు తప్పక తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి అత్యంత తక్కువగా ఉండే కొందరు వయోజనులు అదనపు మోతాదులు తీసుకోవాల్సి రావచ్చు. వయోజనులు గతంలో వ్యాక్సిన్ తీసుకుని ఉంటే, వారు తమ చివరి మోతాదు తీసుకున్న కనీసం 2 నెలల తర్వాత అప్‌డేట్ చేసిన వ్యాక్సిన్‌ను వారికి ఇవ్వాలి.

## సిబ్బంది మరియు నివాసితుల దీర్ఘకాలిక సంరక్షణ కోసం అప్‌డేట్ చేసిన 2023- 24 వ్యాక్సిన్‌ను ఎందుకు తప్పనిసరిగా తీసుకోవాలి?

శ్వాస వ్యవస్థకు సంబంధించిన వైరస్ కారణంగా హాస్పిటల్‌లో చేరడానికి సంబంధించిన కేసులు గత సంవత్సరం మాములు కన్నా ఎక్కువగా ఉన్నాయి.ఈ విధమైన ఇన్ఫెక్షన్లు ఒకే సమయంలో వచ్చి హాస్పిటల్‌లో చేరే లేదా మరణించే ప్రమాదాన్ని పెంచవచ్చు. వ్యాక్సిన్లు సిబ్బందికి అలాగే నివాసితులకు ఇన్ఫెక్షన్ నుండి అదనపు రక్షణను కల్పిస్తాయి.



- 65 ఏళ్లు ఆపైబడినవాళ్లకు ప్రత్యేకించి దీర్ఘకాలిక సంరక్షణా సెట్టింగ్‌లలో ఉండేవారికి బలహీనమైన వ్యాధినిరోధకశక్తి ఉంటుంది కాబట్టి COVID-19 మరియు ఇతర శ్వాసకోశ సంబంధిత అనారోగ్యాల కారణంగా వారికి తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

## వ్యాక్సిన్ వేయించుకునేలా కుటుంబాలను మరియు అందులో నివసించేవాళ్లను ప్రేరేపించడం

సిబ్బంది, నివాసితులు మరియు కుటుంబాల్లో నమ్మకం పెంచడం చాలా అవసరం. COVID-19 ప్రస్తుత స్థితి గురించి తరచూ మరియు పారదర్శకంగా సమాచారాన్ని ఫెసిలిటీలో పంచుకోవడంతో పాటు సిబ్బంది చేపడుతున్న చర్యల గురించి తెలియజేస్తూ ఉంటే ఈ విధమైన నమ్మకం పెరుగుతుంది. ఇలాంటి సెట్టింగ్‌లలో ఎంత ఎక్కువగా ఉంటే ఎక్స్‌పోజర్‌కు గురయ్యే ప్రమాదం అంత ఎక్కువగా ఉంటుందని దీర్ఘకాలిక సంరక్షణా ఫెసిలిటీలోని నివాసితులకు మరియు వారి కుటుంబాలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలి. COVID-19 వ్యాక్సినేషన్ విషయంలో అప్ టూ డేట్‌గా ఉండడం వల్ల తమ కుటుంబ సభ్యులను మరియు సమాజాన్ని ఏయే విధాలుగా సురక్షితంగా ఉంచుకోవచ్చో కుటుంబాలతో పంచుకోండి.

## ఒక బలమైన వ్యాక్సిన్ సిఫార్సుని ఏవిధంగా ఇవ్వాలి:

- వ్యాక్సినేషన్ తీసుకోవడం ఎందుకు ప్రాముఖ్యమో తెలియజేయండి.
- నివాసితులకు ఏవైనా ప్రశ్నలు మరియు సందేహాలు ఉంటే, వాటికి జవాబివ్వండి, అలాగే, వ్యాక్సినేషన్ వల్ల ఎదురయ్యే ప్రమాదాలతో పోలిస్తే, వ్యాక్సినేషన్ వల్ల వచ్చే ప్రయోజనాలు ఎక్కువ అని గుర్తుచేయండి.
- వ్యాక్సిన్ వేయించుకోకుండా ఉండడం వల్ల COVID- 19 (స్పానిష్‌లో అందుబాటులో ఉన్నాయి) వల్ల ఎలాంటి ప్రమాదాలు ఎదురౌతాయో వివరించండి.

దీర్ఘకాలిక సంరక్షణా ఫెసిలిటీ సిబ్బందికి అనారోగ్యంగా ఉన్నవాళ్లను చూసుకోవడంతోపాటు అంటువ్యాధి అంటకుండా జాగ్రత్తలు తీసుకోవడం కష్టంగా మారుతుంది. **అప్‌డేట్ చేసిన 2023-24 COVID-19 వ్యాక్సిన్ తీసుకొని మిమ్మల్ని మీరు అలాగే మీ నివాసితులను రక్షించుకోండి.**



Washington State Department of HEALTH

**DOH 830-038, September 2023**, Telugu. ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి. బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.